


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 05 ఆగస్టు 2025

పేజీలు - 09

### జడ్పీటీసీ ఉపఎన్నికల ...

# ప్రచార జోరు



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలో జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచార జోరు కొనసాగుతుంది. ఎన్డీయే కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి కూటమి నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారంలో పులివెందుల ..మిగతా 2వపేజీలో

## గెలుపే లక్ష్యంగా ఎం.పి. ప్రచారం



4లో



# పవన్ కళ్యాణ్ మౌనం!

- నిధులు లేక గ్రామపంచాయితీలు నీరసం!
- పది నెలలవుతున్నా విడుదల కానీ 15 ఆర్థిక సంఘం నిధులు
- కేంద్రం విడుదల చేసినా బదలాయించని రాష్ట్రం
- జిల్లాకు అందాల్సింది రూ.115 కోట్లపైనే..?
- గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం.. సిబ్బందికి ఆగిన వేతనాలు
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మౌనం
- ఇప్పటికైనా స్పందించాలని సర్పంచ్‌ల డిమాండ్
- పవన్‌పైనే ఆశలంటున్న పారిశుద్ధ్య కార్మికులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

గ్రామపంచాయితీల అభివృద్ధిలో 15వ ఆర్థిక సంఘం నిధులే కీలకం. ఈ నిధులతోనే పల్లెల్లో అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాలు తదితర నిర్వహణ పనులు చేపడుతుంటారు. ప్రతి మూడు నెలలకు ఒక విడత మంజూరు కావాల్సిన ఆర్థిక సంఘం నిధులు గడువు ముగిసి ఐదు నెలలు అవుతున్నా ఇంతవరకు అందలేదు. గత ఆర్థిక సంవత్సరం(2024-25) నిధులు చివరి విడత కోటా కూడా విడుదల కాలేదని తెలుస్తోంది. అభివృద్ధి పనులతోపాటు పంచాయితీల్లో పారిశుధ్యానికి, సిబ్బంది జీతాలకు సైతం పైసల్లేవు. వీటి గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయితీలను బలోపేతం చేస్తామని చెప్పినా ఆచరణలో అమలు కావడం లేదు. గత ప్రభుత్వంలో లాగానే యధారాజా తధా ప్రజా అన్నట్లు సాగుతున్నాయి స్థానిక సంస్థలు. కేంద్ర నిధులు పంచాయితీలకు బదలాయింపు కాకున్నా పవన్ మౌనంగానే ఉన్నారు. ఆయన జోక్యం చేసుకోవాలని సర్పంచ్‌లు, పారిశుద్ధ్య కార్మికులు కోరుతున్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాస్త పవర్ పెంచారు. సర్పంచ్‌లకు పూర్తి అధికారాలను తిరిగి కట్టబెట్టారు. కేంద్రం నుంచి కూడా ఉపాధిహామీ పథకంతోపాటు వివిధ పథకాల ద్వారా మిగతా 2పేజీలో

## గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

3లో

### సమస్యాత్మక ప్రాంతాలను...

# పరిశీలించిన జిల్లా ఎస్పీ



2లో

### లింగాల ప్రభుత్వ ఐటీఐలో ...

## పట్టపగలే నిద్రపోతున్న అధ్యాపకులు



2లో

### అన్ని పోలింగ్ కేంద్రాలలో...

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం

ఆర్డీఓ చిన్నయ్య



2లో

# అన్ని పోలింగ్ కేంద్రాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో .. పులివెందులలో మినీ సెక్రటేరియట్ లో ఎన్నికలకు సంబంధి అన్నిశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఆర్డీవో చిన్నయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఎప్పటికప్పుడు అధికారుల పరిరక్షణ ఉంటుందన్నారు.

# జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచార జోరు

(మొదటి పేజీ తరువాయి)



మండలంలోని ఎర్రిపల్లె,తుమ్మలపల్లె గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవితమ్మ ,ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన పులివెందుల మండల జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫైడ్ డైరెక్టర్ శశిభూషణ్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాలను సోమవారం కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఆగస్టు 12 తేదిన ఒంటిమిట్ట మండలంలో జరగబోవు జడ్పీటీసీ ఎన్నికకు సంబంధించి మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ సోమవారం పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్, కడప టౌన్ డి.ఎస్పీ ఏ. వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆర్. పురుషోత్తం రాజు, ఒంటిమిట్ట సి.ఐ. టి.బాబు, సిద్ధవటం ఎస్.ఐ యం. మహమ్మద్ రఫీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో ముందుడాలి

**టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి**



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** యువత అన్ని రంగాల్లో ముందుండాలని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని గాంధీనగర్ పాఠశాల వద్ద హొటల్లో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి రుచి, నాణ్యత కూడిన ఆహారాన్ని ప్రజలకు అందించాలని చెప్పారు. యువత వ్యాపార రంగం లోకి అడుగు పెట్టడం మంచి ఆలోచన విధానమని, నిర్వాహకుడును ఆయన అభినం దనలు తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్ మౌనం!

(మొదటి పేజీ తరువాయి)


పల్లెలకు పెద్దఎత్తున నిధులను తీసుకొచ్చి పల్లెల్లో అభివృద్ధి పనులను పరుగు పెట్టిస్తూ పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. అయితే 15వ ఆర్థిక సంఘానికి సంబంధించి కేంద్రం విడుదల చేసిన నిధులు పంచాయతీలకు అందకపోవడం, గత డిసెంబర్ నుంచి ఆ నిధులు గ్రామ పంచాయితీ పద్దులకు జమకాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అనేక పంచాయతీలు ఆర్థికంగా సమస్యలను ఎదుర్కొంటున్నాయి. **డిసెంబర్‌లో విడుదల చేసిన రూ.1121 కోట్ల నిధులను ఖర్చు చేస్తే మరో రూ.1000 కోట్లు రాష్ట్రానికి 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చే అవకాశం ఉంది.** గతంలో రాష్ట్రానికి కేటాయించిన నిధుల వివరాలను కేంద్రానికి పంపాల్సి ఉంది. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు, మూడు విడతలుగా ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తుంది. అయితే కేంద్రం గత ఆర్థిక సంవత్సరం చివరి విడతగా విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్రం పక్కదారిపట్టించిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆ నిధుల వివరాలు రాష్ట్ర ప్రభుత్వం పంపకపోవడంతోనే కేంద్రం 2024-25 ఆర్థిక సంవత్సర నిధులు పెండింగ్ పెట్టినట్లు అధికార వర్గాల సమాచారం. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి ఇదే విషయాన్ని ధృవీకరించినట్లు కేంద్రం రూ.2109 కోట్లను రాష్ట్రానికి విడుదల చేసిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు బదలాయించలేదని ఆరోపిస్తున్నారు.

కాగా, చిన్న పంచాయతీలకు సాధారణ నిధులు పెద్దగా ఉండవు గనుక ఆర్థిక సంఘం నిధులే వాటికి ఆధారం. గతంలో జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరవుతుండగా, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలలో మాత్రం జనాభాతో నిమిత్తం లేకుండా కేంద్రం నిధులను మంజూరు చేస్తోంది. ఇందులో బాగంగా ఒక్కో విడతకు జిల్లాకు రూ.40-50 కోట్లకు పైగా నిధులు వస్తుంటాయి. ఈ నిధులను మైనర్ పంచాయతీకి ఒక్కోవిడత రూ.2 లక్షలు, మేజర్ పంచాయతీలకు రూ.25 లక్షల వరకు నేరుగా ఆయా పంచాయతీల బ్యాంకు ఖాతాలకే జమ అవుతుంటాయి. దీంతో సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతూ వస్తున్నారు. అయితే ఈ ఏడాది మార్చిలో 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావాల్సి ఉండగా, ఆగస్టు నెల గడుస్తున్నా ఖాతాలకు నగదు జమకాలేదు. వాస్తవానికి, వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో తీవ్రంగా నష్టపోయిన గ్రామ పంచాయతీలకు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాస్త ఊపిరి పోశారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరం రెండో విడత 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల ఖాతాల్లో జమ చేయించారు. కడప జిల్లాలోని 557 పంచాయతీలకు రూ. 65 కోట్ల 74 లక్షలు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 57.34 కోట్లు విడుదల చేయించారు. దీంతో గ్రామాల్లో పారిశుధ్యం, రక్షిత తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ పనులు కొంతమేర చేపట్టారు. అయితే కడప జిల్లాపంచాయతీ శాఖ అధికారులు అప్పట్లో నిధుల్లో కోత పెట్టారు. ఈఈఎస్ఎల్ ఎస్ఈడీ లైట్ల నిర్వహణ పేరుతో 20శాతం నిధులను రాబట్టినట్లు తెలుస్తోంది. ఇందులో కూడా అనుకూల సర్పంచులకు 10 శాతం, ఇతరులకు 20 కోత విధించారు. బలవంతంగా నిధులను వెనక్కి తీసుకుంటున్నట్లు సమాచారం. ఆ మొత్తాన్ని సర్పంచులు ముందస్తుగా చెల్లిస్తేనే ఆయా గ్రామ పంచాయతీకి సంబంధించిన బిల్లులు ఆమోదిస్తామని అధికారులు బెదిరింపు ధోరణితో వ్యవహరించినట్లు సర్పంచ్‌లు తెలిపారు. ఇలా జిల్లాలో రూ.3.50 కోట్ల వరకు వసూలు చేసి ప్రభుత్వానికి జమ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తరహా వసూళ్లు ఒక కడప జిల్లాలో మాత్రమే జరిగాయి. ఇక నుంచి రెగ్యులర్‌గా క్రమం తప్పకుండా 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అవుతాయని సర్పంచ్‌లు భావించారు. కానీ ఆశలు అడియాశలుగా మారాయి. తిరిగి నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. 2025 మార్చిలో విడుదల కావలసిన నిధులకు బ్రేక్‌పడింది. ఇంత వరకు నిధులు ఊసేలేదు. నేడూ..రేపూ అంటూ కాలయాపన జరుగుతోంది. ఒక్క గ్రామ పంచాయితీకి అన్ని పద్దులు కలిపి రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు నిధులు విడుదల కావలసి ఉన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా పారిశుద్ధ్యంతో పాటు ఆరు నెలలుగా సిబ్బంది జీతానికి నిధులు లేవు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు పెండింగ్ వేతనాల కోసం రోడ్డెక్కుతున్నారు. గత ఆర్థిక సంవత్సంంలో ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో పారిశుద్ధ్యం, రక్షిత నీటి సరఫరా, సిబ్బంది జీతభత్యాలు, ఇతర పనుల అభివృద్ధికి సరిపోయిందని సర్పంచులు చెబుతున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో కూడా నిధులు రెగ్యులర్‌గా విడుదల అవుతాయని స్థానిక సంస్థల ప్రతినిధులు ఆశించారు. కానీ ఫలితం లేకపోయింది. కానీ గత, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కలిపి 10 నెలలుగా నిధులు విడుదల కాలేదు. అదేవిధంగా గతంలో చేసిన రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ, గ్రామాల్లో పారిశుద్ధ్యం వంటి పనులకు సర్పంచ్‌లు తమ సొంత నిధులు వెచ్చించారు. నిధులు వస్తే జమ చేసుకోవచ్చని భావించారు. కానీ వారి ఆశ ఫలించలేదు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం పవన్ జోక్యం చేసుకుని గ్రామపంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని సర్పంచ్‌లు కోరుతున్నారు.

# లింగాల ప్రభుత్వ ఐటీఐలో పట్టపగలే నిద్రపోతున్న అధ్యాపకులు

## విద్యార్థుల భవిష్యత్తు ఎక్కడ

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ప్రభుత్వ నిధులతో నడుస్తున్న లింగాల ప్రభుత్వ ఐటీఐ కాలేజీ పని తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులకు నైపుణ్య విద్యను అందించి వారిని ఉద్యోగయోగ్యులుగా తీర్చిదిద్దాల్సిన ఇన్‌స్టిట్యూట్‌లో, పట్టపగలే అధ్యాపకులు ఏసీ గదుల్లో నిద్ర పోతూ కనిపించడమే కాక, విద్యార్థులూ గేమ్స్ ఆడుకుంటూ పక్కన పడుకుని ఉండడం కలకలం రేపుతోంది.



**సిబ్బంది హాజరు ఏమాత్రం లేదు**

ఐటీఐలో మొత్తం 8 మంది అధ్యాపకులు, 2 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 5 మంది అటెండర్లు, ఒక ప్రిన్సిపాల్, ఒక సూపరింటెండెంట్ ఉంటే%ా% లిసోమవారం నాడు కేవలం ముగ్గురు అధ్యాపకులు, ఒక ఆపరేటర్, ఒక అటెండర్ మాత్రమే హాజరయ్యారు.లి మిగిలిన వారు విధులకు హాజరు కాలేదు హాజరు కావడమే కాక, విద్యార్థులపై పర్యవేక్షణ కూడా లేదు.

**క్లాస్‌లు లేకుండా, క్లాస్‌రూముల్లో నిద్ర**

విద్యార్థుల కేవలం యెనిమిది మందే వున్నారు వారు గేమ్స్ ఆడుకుంటూ, బెంచ్‌లపై నిద్రపోతూ ఉండటం చూస్తే, పాఠాలు నేర్పే పరిస్థితి లేదని అర్థమవుతోంది. నైపుణ్య శిక్షణతో తమ భవిష్యత్తు మెరుగుపరుచుకోవాలనుకున్న యువతకు, ఇక్కడ 'నిద్రబోధన' తప్ప ఇంకేమీ అందడం లేదు.


అక్కడున్న లక్షల లతో మాట్లాడగా స్టెంట్ ఎంతమంది ఉన్నారంటే ఇక్కడ 50 మంది టెన్త్ ఉండేది అంతా ఎగ్జామ్ రాయడానికి వెళ్లారని వారు అన్నారు. అలాగే క్లాస్ రూమ్లలో చెత్తాచెదారం పెద్ద ఎత్తున పేరుకుపోయింది. అలాగే అక్కడ ఉన్న బాత్రూంలో కంపు కొడుతున్న పట్టించుకునే నాధుడే లేడు ఇలా ఉందని ప్రశ్నిస్తే ఆ బాత్రూం లోకి ఎవరు వెళ్లరు అని సమాధానం ఇచ్చారు.

**కుక్కలే తరచూ కనిపిస్తున్నాయి - శుభ్రత శూన్యం**

ఐటీఐ ఆవరణంలో విద్యార్థులు కన్నా అధికంగా కుక్కలే తిరుగుతున్నాయి. శుభ్రతా ప్రమాణాలు ఎక్కడా కనిపించని స్థితిలో విద్యా సంస్థ పరాజయం పాలైంది. ఏ రోజు అయినా పక్కాగా నిర్వహించాల్సిన క్యాంపస్ - సోమవారం అయినా గౌరవ ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి హాజరు కాలేదు ప్రిన్సిపలే రాకపోతే మిగతా సిబ్బంది ఇంకెంత నిర్లక్ష్యంగా వుంటారో అర్థం చేసుకోవచ్చు.

**ప్రిన్సిపాల్ దురుసు స్పందన - బాధ్యత లేకుండా స్పందన**

ఈ విషయంపై సూర్య నేటి దినపత్రిక రిపోర్టర్ ప్రిన్సిపాల్స్ ప్రసన్న రాణిని ఫోన్‌లో వివరణ కోరగా నేను వచ్చేది రానిది నీకెందుకు? నువ్వెవరు మమ్మల్ని అడగడానికి, అంటూ లిఅవమానకరంగా, అధికారం మోతెక్కినట్టుగాలి సమాధానమిచ్చారు. ఇది ప్రభుత్వ ఉద్యోగి తీరా,అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



అలాగే మీ పై అధికారులకు చెప్తామన్న ఎవరికైనా చెప్పుకోండి మాకేం ఇబ్బంది లేదు అని దురుసుగా మాట్లాడారు. మీ సిబ్బంది డ్యూటీ లు చేసుకోకుండా నిద్రపోతున్నారు వారికి మీరు చెప్పొచ్చు కదా అంటే వాళ్ళు నేను చెప్పినా నా మాట ఎవ్వరూ వినరు పేపర్ లో రాసుకుంటావ రాసుకో నేను ఓన్లీ ఇన్చార్జి నీ మాత్రమే అని అంది, కేవలం నెలరోజులయ్యింది వచ్చి నీకు సమాధానం చెప్పాల్సిన అవసరమే లేదు అని నిర్లక్ష్యం గా సమాధానం ఇచ్చారు.

**ప్రభుత్వ లక్ష్యాలకు విఘాతం**

ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి లిలినారా లోకేష్ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్‌కి ప్రాధాన్యత ఇస్తూ, ఐటీఐల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇలాంటి తీరులు ఆ ఆశయాలకు పక్కదారి చూపిస్తున్నాయి. ప్రభుత్వ పరంగా మంచి పథకాలు ప్రవేశపెడితే, వాటిని అమలు చేయాల్సిన బాధ్యతను తక్కువచేసే ఉద్యోగులపై చర్యలు తప్పవని స్థానికులు అంటున్నారు.

**స్థానికుల డిమాండ్ - వెంటనే దర్యాప్తు జరగాలి**

ఐటీఐల్లో ఇలా నిర్లక్ష్యం కొనసాగితే, విద్యార్థుల భవిష్యత్తు గాలికి వదిలినట్లే. ఇప్పటికైనా పై అధికారులు మేల్కొని వెంటనే దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఉపాధి శాఖ కమిషనర్ కార్యాలయం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది.

## గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

**టిటిడి కళ్యాణ మండపాల నిర్వహణ అధ్వానం**
**పంచాయతీ లకు నిధులు లేక పారిశుధ్యం పడకేసింది**
**ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు వెంటనే విడుదల చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వేంపల్లెలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేయకుండా దారి మళ్ళించి నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. వీటిపై కూటమి పార్టీలు కూడా విమర్శలు చేశాయని, కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అదేపని చేస్తుండడం శోచనీయం అన్నారు. 2024-25 ఆర్థిక ఏడాదికి, కేంద్ర ప్రభుత్వం రూ.2109 కోట్లు రాష్ట్రానికి విడుదల చేసిందన్నారు. 10 రోజుల లోపల ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు బదలాయించాలని, 10 నెలలు అయినప్పటికీ టిడిపి కూటమి ప్రభుత్వం బదలాయించలేదన్నారు. దీంతో పారిశుధ్యం పడకేసిందని, మురికి కూపాలుగా తయారైందని, అంటు వ్యాధులు ప్రభలు తున్నాయన్నారు. స్థానిక పంచాయతీలో 60 మంది పారిశుధ్య సిబ్బందికి 4 నెలల నుంచి జీతాలు ఇవ్వలేదని, సమ్మె చేస్తున్నారన్నారు. పంచాయతీ మురికి కూపంగా తయారైందని, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఇలాగే ఉందన్నారు. అంతేకాకుండా తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాల నిర్వహణ అధ్వానం ఉన్నాయన్నారు. వేంపల్లెలోని టిటిడి కళ్యాణ మండపాన్ని వెంటనే తెరిపించి, సమర్థవంతంగా నిర్వహించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## 7వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోండి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** లక్కిరెడ్డి పల్లె మండలంలోని డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈ ఏడాదికి మిగిలి ఉన్న సీట్ల భర్తికి విద్యార్థులు ఆగష్టు 7 లోగా దరఖాస్తు చేయుటకు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ ప్రవీణా తెలిపారు. ఇందులో ఐదవ తరగతిలో ఎస్టీ 2, ఎస్సీ58, అరవ తరగతిలో ఎస్టీ 1, ఎస్సీ 3,ఏడవ తరగతిలో ఎస్టీ 1, ఎస్సీ 7, ఎనిమిదవ తరగతిలో ఎస్సీ 3, మరియు జూనియర్ ఇంటరు ఎస్టీ 2, ఎస్సీ 28 సీటు ఖాళీగా ఉన్నాయని వివరించారు.

## శాస్త్రినగర్ అంగన్వాడీ సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శాస్త్రినగర్ అంగన్వాడీ సెంటర్ నందు సోమవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో తల్లిపాలు బిడ్డకు అమృతం వంటిదని మాజీ శాసన మండలి సభ్యులు డాక్టర్ బచ్చల పుల్లయ్య తెలియజేశారు. వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు అభివృద్ధికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తుంది తల్లిపాలలో ఆంటీ బాడీస్ ఉంటాయని, రోగనిరోధక శక్తిని అందిస్తాయి వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి తల్లిపాల వలన బిడ్డకు మేధాశక్తి జ్ఞాపకశక్తి వస్తుంది. చెవి ఇన్ఫెక్షన్ల నుండి గ్యాస్ట్రో ఎంటరైటిస్, నిమోనియా వంటి వ్యాధులు తగ్గుముఖం పడతాయని వివరించారు. బిడ్డకు తల్లిపాలు గంటలోపుల్ని పట్టించాలి ఇలాగ పట్టించడం వలన బిడ్డకు భవిష్యత్తులో ఊబకాయం, బి.పి, డయాబెటిస్, అతిసారము వంటి వ్యాధులు నియంత్రణలో ఉంటాయని తెలిపారు. తల్లికి ప్రసవానంతరము రక్తస్రావం తగ్గుతుంది గర్భాశయం యధాస్థితికి వస్తుందని, తల్లికి బిడ్డకు అనుబంధం ఉంటుందని, తల్లిపాలు ఉష్ణోగ్రతలో ఉంటాయని వివరించారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సరు, గర్భాశయం ముఖ ద్వారము, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులు రావని, ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇచ్చి ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని బిడ్డకు అందించాలని, 6 నెలల వరకు పాలు ఇవ్వాలని పాలు ఇస్తూ అదనపు ఆహారం రెండవ సంవత్సరం వరకు ఇవ్వడం వలన బిడ్డకు బిడ్డకు మధ్య ఎడమ వస్తుందని తెలిపారు. తల్లి కూడా బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని అవగాహన కల్పించారు. ద్వారకచర్ల రాఘవరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ బిడ్డపుట్టిన గంటలోపుతల్లి పాలు (ముర్రుపాలు) తాపించి వారి బంగారు భవిష్యత్తును కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఓఎం వి.సుబ్బారెడ్డి, ఆరోగ్య

## వై.వి.యూ.లో ఒప్పంద ఉపాధ్యాయుల మూగ రోదన

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** గత జూన్, జూలై నెలల జీతాలు రాకపోవటం వల్ల యోగి వేమన యూనివర్సిటీలోని ఒప్పంద ఉపాధ్యాయుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని వాపోతున్నారు. పెరిగిన ధరలు నిత్యావసరాలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువుల ఫీజులు కట్టడానికి, పుస్తకాలు,యూనిఫామ్ కొనడానికి చేతిలో చిల్లి గవ్వలేక ప్రతి ఒక్కరం అప్పులు చేసుకోవాల్సి వస్తుందని, ఇంకొందరికి డబ్బులు అప్పుగా ఇచ్చే నాధుడే కరువయ్యాడు.. ఈమధ్య కడపలో ఒక పని నిమిత్తం రాపిడో బుక్ చేసుకోగా మాట మాట కలిపిన సమయంలో డ్రైవింగ్ చేస్తున్నది వైవియు ఒప్పంద ఉపాధ్యాయుడు అని తెలిసి అవాక్కవటం గమనార్హం ఇంకొందరు ఉపాధ్యాయులు యూనివర్సిటీ సమయం తర్వాత వీలును బట్టి రెండు మూడు గంటలు రాపిడో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని,, మరి కొందరు యూనివర్సిటీ లోని క్యాంటీన్లో ఉదయం మధ్యాహ్నం భోజనం చేయటానికి చేతిలో డబ్బు లేక ఓ పుస్తకంలో అప్పు వ్రాయిస్తూ జీతం వచ్చాక ఇస్తాం బ్రదర్ అని చెప్పటం విశేషం.. ప్రస్తుతం వారికి రావలసిన జీతాలు జూన్, జూలై నెలలే కాక అంతకుముందు మే నెలలో కేవలం 9 రోజులకు మాత్రమే వేయటం ఈ విషయాన్ని వైస్ చాన్సలర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన మిగతా 25 రోజుల జీతాలు వేయమని రిజిస్ట్రార్ గారికి చెప్పటం ఆమె ఆయన మాటలు పెడచెవిన పెడుతూ ఒప్పంద ఉపాధ్యాయులను వేధిస్తున్నారని మేడమ్ గారు ఇప్పటికైనా మా కుటుంబ ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని మాపై దయవుంచి మాకు రావలసిన జీతాలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు ఇక అసలు విషయానికి వస్తే యు.జి.సి. నిబంధనల ప్రకారం యూనివర్సిటీలో రెగ్యులర్ లేదా కాంట్రాక్ట్ అధ్యాపకుల నియామకానికి ఒకే రకమైన విద్యార్హతలు ఉండాలి. ఈ మేరకు జూలై 18 న, ఒక నోటిఫై కూడా విడుదల చేయడం జరిగింది. ఒకే రకమైన విద్యార్హత కలిగి ఉండి ఒకే రకమైన పని చేస్తున్నప్పుడు లిసమాన పనికి సమాన వేతనం. అనే భారత రాజ్యాంగ సూత్రం ఇక్కడ పనిచేయకపోవడం గమనార్హం.సుప్రీం కోర్టు రెగ్యులర్ అధ్యాపకులతో పాటు, ఒప్పంద అధ్యాపకులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రతిపాదించిన నియామక కమిటీ ద్వారా సమాన వేతనం ఇవ్వాలని అనేక సందర్భాలలో తీర్పును వెలువరించింది.. ప్రతి సంవత్సరం పనితీరు సమీక్ష నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ యాజమాన్యాల యొక్క నిర్ణయాలతో పే స్కేల్ ఇవ్వ వచ్చని యు.జి.సి. చెబుతోంది.. మరి అన్నీ తెలిసిన వై.వి.యూ అధికారులు వీరి విషయంపై ఎందుకంత నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారో తెలియటం లేదు.

## పెన్నా నగర్‌లో దారుణ స్థితి..

### కాలువలు లేక మురుగునీరు రోడ్లపైనే.. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మౌలిక వసతుల లేమితో ప్రొద్దుటూరు మండలం, సోమలవారిపల్లె పంచాయతీ పరిధిలోని పెన్నా నగర్ జనజీవనం అస్తవ్యస్తమైందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన పెన్నా నగర్ ప్రాంతంలో పర్యటించి ప్రజల సమస్యలను స్వయానా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ మాట్లాడుతూ ఇక్కడి వీధుల గుండా మురుగునీరు ప్రవహిస్తోందని, ఇలాంటి స్థితిలో ప్రజలు ఎలా జీవించగలరని ప్రశ్నించారు. పాలకులు అధికారులు నిద్రావస్థలో మునిగిపోయారని, ఓట్లకు ముందు మాత్రమే నేతలకు ప్రజలు గుర్తుకు వచ్చి వరాలు గుప్పిస్తారని, గెలిచిన తర్వాత వీరిని పట్టించుకునే నాధుడే లేరని అన్నారు. ప్రధానంగా ఇక్కడ మురుగునీటి సమస్య ఎక్కువగా ఉందని కనీసం మురుగు కాలువలు కూడా నిర్మించలేని దుస్థితిలో సోములవారి పంచాయతీ ఉందా అని ప్రశ్నిస్తూ.. మురుగు కాలువల నిర్మాణం చేపట్టకపోవడం వలన ఇక్కడి వీధులు దుర్గంధం వెదజల్లుతూ దోమలకు, పందులకు ఆవాసాలుగా తయారయ్యాయని ఇందువలన ఇక్కడి ప్రజలకు ముఖ్యంగా చిన్నారులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని డెంగ్యూ, టైఫాయిడ్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు ఇక్కడి ప్రజలను పట్టి పీడిస్తున్నాయని, మురుగు కాలువల లేమితో త్రాగునీరు కూడా కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, ఇక్కడి ప్రజలకు ప్రతి ఇంటి నుండి 2000 వసూలు చేసి ఇస్తే గాని కాలువలు, రోడ్లు వేయలేమని చెప్పడం మరింత ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ప్రభుత్వ నిధులతో చేయాల్సిన పనులకు ప్రజల దగ్గర డబ్బులు డిమాండ్ చేయడం అమానవీయమని, ఇది పరిపాలన వైఫల్యానికి నిదర్శనమన్నారు. సోములవారిపల్లె పంచాయితీకి ఇక్కడి ప్రజలు లక్షలాది రూపాయల పన్నులు చెల్లిస్తున్నా, ప్రభుత్వాలు కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నా, అవి ఎవరి జోబులోకి వెళ్తున్నాయో ప్రభుత్వం విచారించాలని డిమాండ్ చేశారు. నాయకుల గృహవాసాల దగ్గర చక్కటి సౌకర్యాలతో వీధులు, మురుగు కాలువలు నిర్మించుకున్నారని, ఇక్కడి ప్రజలను ఓటర్లుగానే చూస్తున్నారు తప్ప కనీసం మనుషులుగా కూడా గుర్తించటం లేదని ఆయన అన్నారు. పెన్నా నగర్ వాసుల సమస్యలకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో తాము పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నాకైనా సిద్ధమే అని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, పెన్నా నగర్ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లుగా ఓడిపోయిన ఘనత వైయస్ కుటుంబీకులది

**రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఏకపాత్రాభినయం మానుకోవాలి - సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చింది వైకాపానే**
**రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలపై రాంగోపాల్ రెడ్డి కామెంట్స్**



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలో వార్డు మెంబర్లుగా ఓడిపోయిన ఘనత వైయస్ కుటుంబీకులకు కలదని, వైకాపా పార్టీ తరపున వైయస్ విజయమ్మ ఎంపీగాను మరియు వైకాపా పార్టీ బీఫార్మ్ ద్వారానే వైయస్ వివేకానంద రెడ్డి స్థానిక సంస్థ ఎన్నికలలో పరాజయం పాలయ్యారని, ప్రజాస్వామ్యం పై శివప్రసాద్ రెడ్డి ఏకపాత్రాభినయం మానుకోవాలని, సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చి ఎన్నికలలో పోటీ చేయించింది జగన్మోహన్ రెడ్డి అని తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలపై ప్రతిస్పందించారు. సోమవారం తన స్వగృహం నందు ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చారంటున్న ప్రసాద్ రెడ్డి 2014 ఎన్నికల తర్వాత నంద్యాల బై ఎలక్షన్స్ లో భూమా నాగిరెడ్డికి వ్యతిరేకంగా మరియు తిరుపతి ఎంపీ ఎలక్షన్లకు సంబంధించి దుర్గాప్రసాద్ మరణం అనంతరం వారి కుటుంబ సభ్యులకు సీట్ ఇవ్వకుండా గురుమూర్తిని ఎందుకు నిలబెట్టారు తెలపాలని, 2019 ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ఎన్నో రకాల స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయని ఆ ఎన్నికలన్నీ ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని మీరు భావిస్తున్నారా, కుప్పం నియోజకవర్గం లో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఏ మేరకు దౌర్జన్యకాండ చేసి మీరు గెలిచారో అందరికీ తెలుసునని, 2009 సార్వత్రిక ఎన్నికలలో వరదరాజు రెడ్డికి వ్యతిరేకంగా మీరు వ్యవహరించి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయించినప్పుడు మీరు ఏ మేరకు అమ్ముడుపోయారో తెలపాలని, వైకాపా పార్టీలోకి వలసలు చేరితే సంక్షేమాన్ని ఆశించి చేరారంటూ ప్రగల్భాలు మరియు అదే తెలుగుదేశం పార్టీలో చేరితే డబ్బు కోసం ఆశపడ్డారంటూ నిందలు వేయడం సరికాదని, మా పార్టీలో చేరేందుకు ఎవరిని భయపెట్టలేదని, 2019 నుండి 24 వరకు ముఖ్యమంత్రిగా పదవిని అనుభవించిన జగన్ మోహన్ రెడ్డి ఈ ప్రాంత రైతాంగానికి అదనంగా ఒక్క ఎకరాకు నీరు అందించిన పాపాన పోలేదని, మేము అనేక సందర్భాలలో ఈ నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్ని భూతులలో సీసీ కెమెరాలు అమర్చాలని పోరాటాలు చేస్తున్నామని, ప్రజాస్వామ్య పరిరక్షణకై ఇంతలా పరితపిస్తున్న సతీష్ రెడ్డి మరియు ప్రసాద్ రెడ్డిలు ఒక అభిప్రాయానికి వచ్చి అసలు ప్రజాస్వామ్యం అంటే ఏమిటో తెలియజేయాలని పులివెందుల ప్రజల తరఫున అభ్యర్థన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తూగుట్ల రాఘవరెడ్డి, బొజ్జ మైసూరా రెడ్డి మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం

### ప్రచార ఆరంభంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు
### గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారంలో ఎంపీ అవినాష్ రెడ్డి- వైసీపీ శ్రేణులు
### కూటమి అపద్దపు హామీలను ప్రజలకు వివరిద్దాం ఎంపీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల జడ్పిటిసి స్థానానికి సంబంధించి ఈ నెల 12వ తారీకు జరగబోవు ఎన్నికలలో వైసిపి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని ప్రజాదరణతో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని, గెలుపే లక్ష్యంగా, కూటమి అబద్ధం హామీలను ప్రజలకు వివరిస్తూ, వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సోమవారం మధ్యాహ్నం 1 గంటకు మండల పరిధిలోని అచ్చువెల్లి గ్రామం గంగమ్మ గుడి లో విశేష పూజలు నిర్వహించి గంగమ్మ తల్లి ఆశీస్సులు అందుకొని, అనంతరం మన పార్టీ జడ్పిటిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, మరియు వైసిపి కార్యకర్తలు అభిమానులు తదితరుల ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా ఎంపీ అవినాష్ రెడ్డికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపగడపకు వెళ్లి ఎంపీ అవినాష్ రెడ్డి ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ వైసిపి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తూ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో చేసిన ప్రతి పథకాన్ని వివరిస్తూ, రానున్న జడ్పిటిసి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి హేమంత్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు తమ విలువైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొన్ని నెలల గడుస్తున్న ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, కేవలం వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని జడ్పిటిసి ఎన్నికలలో నీచ రాజకీయం చేపడుతున్నారని, పచ్చ నేతల కుట్రలు అడ్డుకట్ట వేసే విధంగా రానున్న జడ్పిటిసి ఎన్నికల తో బుద్ధి చెప్పాలని, చంద్రబాబు పాలన భవిష్యత్తుకు అంధకారం అవుతుందని, ప్రజలకు వివరిస్తూ ప్రచార కార్యక్రమాలతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో అచ్చువెల్లి గ్రామ ప్రజలు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతగా పనిచేసినప్పుడే గుర్తింపు

### హెడ్ కానిస్టేబుల్ నాగ శేషారెడ్డి సేవలు ప్రశంసనీయం
### సీఐ రోషన్.. ఎస్సై పెద్ద ఓబన్న





**వల్లూరు మేజర్‌న్యూస్ :** అప్పగించిన పనులు బాధ్యతగా చేసినప్పుడు మంచి గుర్తింపు లభిస్తుందని వల్లూరు పోలీస్ స్టేషన్లో పదవి విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ నాగ శేషారెడ్డి సేవలు ప్రశంసనీయమని కమలాపురం సిఐ ఎస్‌కె రోషన్ పేర్కొన్నారు, వల్లూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో పదవి విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ చింతకుంట నాగ శేషారెడ్డి సన్మాన కార్యక్రమంను ఎస్ఐ పెద్ద ఓబన్న ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ రోషన్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారులు తెలిపిన పనులను సక్రమంగా పూర్తి చేస్తూ నాగశేషారెడ్డి అందరి మన్నాలను పొందారన్నారు. విధుల పట్ల అంకిత భావం తో పనిచేసినప్పుడు ఇలాంటి పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు, వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న మాట్లాడుతూ తాను పెద్దమడియం మండలంలో పనిచేస్తున్న ప్పుడు నాగ శేషారెడ్డి అక్కడ పనిచేశారని ఆ తర్వాత వల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు పోలీస్ శాఖలో మంచి సేవలు అందించారన్నారు, ఏదైనా చెప్పే దాన్ని బట్టి మనమాటతీరు ఉంటుందని బాధ్యతగా విధులు నిర్వర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రసాద్, రైటర్ ఆంజి ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పులివెందులలో వైసీపీ కనుమరుగు అవుతుంది: మంత్రి సవిత



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో వైసీపీ ఓడిపోతుంది పులివెందుల ప్రజలు మార్పు కోరుకొంటున్నారు .పులివెందుల ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు పులివెందుల ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ని గెలిపించాడానికి పులివెందుల మండల ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

### ఆర్ ఎస్ యు నగర్ అధ్యక్షుడు గురు మోహన్ యాదవ్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని కడప నగరంలోని ఏబిసి డబ్ల్యూఓ కార్యాలయం ఎదుట ఆర్ఎస్‌యు ఆధ్వర్యంలో సోమవారం నాడు ధర్నా అనంతరం ఏబిసిడబ్ల్యూ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు నగర అధ్యక్షుడు గురుమోహన్ యాదవ్ మాట్లాడుతూ మెస్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాకపోవడం వలన స్థానికంగా ఉన్నటువంటి వార్డెన్లు మెనూ ప్రకారం ఆహారం విద్యార్థులకు అందించలేకపోతున్నారని వారు అన్నారు. కావున వెంటనే మెస్ కాస్మోట్ చార్జీలు లు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.. ప్రతినెల విద్యార్థులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్యం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య యాదవ్. చరణ్. ప్రమోద్. కిరణ్. సందీప్ లో పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలన



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల జెడ్పి.టి.సి ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ఆగస్టు 12 తేది న పులివెందుల మండలంలో జరగబోవు జడ్పిటిసి ఎన్నికకు సంబంధించి మండలం లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ సోమవారం పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బంది కి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పులి వెందుల డి.ఎస్పీ మురళి నాయక్, సి.ఐలు ఉలసయ్య, వెంకటరమణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బెదిరించి ఉంటే ఆధారాలు చూపించు

### టిడిపి నాయకులు చౌకబారు ప్రకటనలు చేయడం మానుకోవాలి : వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్ వి సతీష్ కుమార్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** వైకాపా నాయకులు నుండి టిడిపి నాయకుడు విశ్వనాథ్ రెడ్డికి ప్రాణహాని ఉందని, నన్ను శరవాణిలో బెదిరిస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకుడు విశ్వనాథరెడ్డి వైకాపా నాయకులకు నుండి ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం ఏంటన్నారు. వైకాపా నాయకులు బెదిరించి ఉంటే ఫోన్లో కాల్ రికార్డు చూపించాలన్నారు. ఇన్ని సంవత్సరాలుగా వైకాపా పార్టీలో ఉండి ఇప్పుడు జడ్పిటిసి ఎన్నికల టైం లో టిడిపిలో చేరడంతో నాయకులు ఫోన్ చేసి మాట్లాడిండొచ్చు కానీ బెదిరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. టిడిపి నాయకులు చౌకబార్ రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన అన్నారు. నేను కూడా టిడిపి పార్టీలో ఉన్నప్పుడు ఎన్నికల సమయం లో జగన్మోహన్ రెడ్డి బెదిరించిన దాఖలాలు లేవన్నారు. ఈరోజు ఎన్నికల సమయంలో వైకాపా నాయకులను ఇబ్బంది పెట్టేందుకే ఈ కుట్రలు టిడిపి నాయకులు పన్నుతున్నారన్నారు. మీరు ఎన్ని పుట్రలు పన్నిన ప్రజలు వైకాపా ఉన్నారన్నారు. జడ్పిటిసి ఉప ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి తిరుగులేని మెజార్టీతో గెలవనున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలోనే జరుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వేముల భయపరెడ్డి, మరక శివకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ముండ్లపల్లి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను కేంద్రం బృందం సభ్యుడు దయాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం ఉపాధి ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు.అనంతరం గోకులం షెడ్డును,గ్రామంలో ఎన్ఆర్ జి ఎస్ ద్వారా వేసిన రోడ్లు, కాలువల అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే పెన్షన్స్, హార్టికల్చర్ సాగు,కేంద్ర పథకాలు అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీడిలు రామలింగారెడ్డి, సుబ్బారెడ్డి,రఘు,ఆనంద్,ఇంచార్జ్ ఎంపీడీవో గంగాదేవి, డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు, ఏపీవో శైలజ, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి లో దాహార్తి సమస్య సత్వరమే పరిష్కారం

## మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో నీటి సమస్య తలెత్తడంతో మున్సిపల్ అధికారులకు తెలుపగా సత్వరమే పరిష్కార మార్గం చూపడం జరిగిందని అవార్డు కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వాటిలో భాగంగా బ్రాహ్మణపల్లిగ్రామంలో బీసీ కాలనీలో సింగిల్ ఫేస్ మోటర్ కాలిపోయినవి దాన్ని ప్లేసులో కొత్త మోటర్. 2 హెచ్ పి మోటర్ బిగించడం జరుగుతున్నది బ్రాహ్మణ పల్లి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ కి గ్రామ ప్రజల తరఫున మరియు వార్డు తరఫున ధన్యవాదాలు తెలుపు తున్నాము. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు.. అవగాహన కార్యక్రమం..



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్వాడి కేంద్రం నందు సోమవారం నాడు తల్లిపాల వారోత్సవాల లో భాగంగా గర్భిణీలకు మరియు బాలింతలకు తల్లిపాల మీద అవగాహన కార్యక్రమ ర్యాలీ నిర్వహించడం జరిగింది.... కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీదేవి మాట్లాడుతూ,, అమ్మ పాలు అమృతంతో సమానమని బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టించాలని, అందులో ఎన్నో పోషక విలువలు ఉన్నాయనీ పిల్లలు వ్యాధులకు దూరంగా ఉండవచ్చని, వ్యాధి నిరోధకత శక్తి పెరుగుతుందని, తల్లిపాల వలన తల్లికి బిడ్డకు అనుబంధం పెరుగుతుందని తల్లి కూడా కొన్ని ప్రమాదకర జబ్బులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు.. అంగన్వాడి సూపర్వైజర్ కల్పన మాట్లాడుతూ, తల్లిపాలు ఎల్లవేళలా క్రిమి రహితంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ. సుజాత, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, మరియు తల్లులు ,గర్భవతులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై చిలంకూరులో అవగాహన ర్యాలీ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని చిలంకూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యాకేంద్రం నందు డాక్టర్ చరిత రెడ్డి అధ్వర్యంలో సోమవారం అవగాహన సమావేశం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తల్లిపాలు పుట్టిన గంట లోపే తల్లిపాలు బిడ్డకు తాపించాలని, తల్లిపాలు అమృతామని, పోషకాలు కలిగి వ్యాధినిరోధక శక్తి కలిగి వుంటాయని, పుట్టిన ఆరు నెలల వరుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,రెండు సంవత్సరాల వరకు తాపించడం వలన మరల గర్భం రాదని, తల్లిపాలు త్వరగా జీర్ణం అవుతాయని, తల్లి బిడ్డ అనుబంధం పెరుగుతుందని ,రొమ్ము కాన్సర్ రాకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగ మునిరెడ్డి, కమ్యూని టీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ, హెల్త్ స్టాఫ్,ఆరోగ్య కార్య కర్తలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ సచివాలయంలో సెక్రటరీలు లేక లబ్ధిదారులకు అందని పథకాలు

### ఆరవ సచివాలయంలో భర్తీ కానీ ఎడ్యుకేషన్ సెక్రటరీ, అమ్యూనిటీ సెక్రటరీ పోస్టులు
### 11, 12 ,13, 14 కౌన్సిల్ వార్డులకు 6వ వార్డు సచివాలయం ఒకటే..?
### ఈ సచివాలయం పరిధిలో సుమారు 2000 కుటుంబాలు
### పని భారంతో అల్లాడుతున్న సచివాలయ ఉద్యోగ సిబ్బంది

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పురపాలక పరిధిలో ఆరవ వార్డు సచివాలయం ఉంది. ఈ 6 వార్డు సచివాలయం పరిధిలో 11, 12, 13, 14 వార్డులు ఉన్నాయి. ఈ సచివాలయంలో ఉద్యోగ కొరత వల్ల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అంతంత మాత్రాన్ని అందుతున్నాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ జరిగింది. ఈ బదిలీల ప్రక్రియలో ఈ ఆరో వార్డు సచివాలయంలో ఉద్యోగులు కూడా బదిలీలైనారు. అందులో ఎడ్యుకేషన్ సెక్రటరీ, అమ్యూనిటీ సెక్రటరీ పోస్టులు ఇంతవరకు భర్తీ కాలేదు. ఆ పోస్టులు రెండు ఖాళీగానే ఉన్నాయి. ఈ పోస్టులకు ఇన్చార్జిలను నియమించినా కూడా ప్రభుత్వ పథకాలు మాత్రం ప్రజలకు అందలేదు. ప్రధానంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో డేటా కు సంబంధించి ఎడ్యుకేషన్ సెక్రటరీ అన్ని పథకాల డేటా సేకరణ చేసి అప్లోడ్ చేయాల్సిన బాధ్యత ఉంది. అలాంటి మహోత్తరమైన బాధ్యత కలిగిన ఎడ్యుకేషన్ సెక్రటరీ పోస్ట్ ఈ సచివాలయంలో భర్తీ కాలేదు. ఇంకా అమ్యూనిటీ సెక్రటరీ పోస్ట్ కు సంబంధించి గృహ నిర్మాణ శాఖకు ప్రధాన బాధ్యత ఉంది. ఈ పోస్టు కూడా భర్తీ కాలేదు. దీంతో ప్రభుత్వం పథకాలు చాలావరకు లబ్ధిదారులకు అందడం లేదని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. గతంలో ఈ సచివాలయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీగా పని చేస్తున్న ఉద్యోగి బదిలీపై నాలుగో వార్డు సచివాలయం కు చేశారు. ప్రస్తుతం ఈ పోస్టు ఖాళీగా మిగిలింది. ఈ రెండు పోస్టులను రెగ్యులర్ ఉద్యోగులతో భర్తీ చేయాల్సిన అవసరం ఉందని సచివాలయ ఉద్యోగులు అంటున్నారు. ప్రధాన కీలక పాత్ర పోషించే ఈ రెండు పోస్టులు భర్తీ కాకపోవడం పై ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

**2000 కుటుంబాలకు పైగా ఈ సచివాలయం ఒకటే దిక్కు..**

ఎర్రగుంట్ల పురపాలక పరిధిలో ఆరో వార్డు సచివాలయం పరిధిలోకి సుమారు 2000 కుటుంబాలకు పైగా ఉన్నాయి. విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో ఈ సచివాల పరిధిలోనే ఉన్నారు .11, 12, 13, 14 కౌన్సిల్ వార్డులు ఈ సచివాల పరిధిలో వస్తాయి. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో




ఆరో వార్డు సచివాలయం లో నాలుగు వార్డులను కలిపి ఒక సచివాలయం చేశారు. పెద్ద పరిపాలన వ్యవస్థ కలిగిన ఆరో వార్డు సచివాలయం కు సిబ్బంది కొరత కూడా వెంటాడుతుంది. ఇంటి, నీటి పన్నుల విషయంలో కూడా ఈ సచివాలయం పరిధిలో అధికంగా ఉన్నారు. ఎర్రగుంట్ల పురపాలక పరిధిలోనే అతి ముఖ్యమైన వార్డు శాంతినగర్ అని చెప్పవచ్చు. ఈ శాంతినగర్ వార్డులోనే నాలుగు కౌన్సిల్ వార్డులో ఉన్నాయి .ఈ వార్డులన్నిటికీ ఒక్క ఆరో వార్డు సచివాలయమే దిక్కు అని చెప్పవచ్చు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ సచివాలయంనకు సిబ్బంది కొరత లేకుండా చూసి చూడాలని ప్రజలు కోరుతున్నారు .అలాగే నాలుగు వార్డులను విభజించి వేరే సచివాలయంలో విలీనం చేసి పరిపాలన సులభతరం చేయాలని ప్రజలు కోరుతున్నారు. అంతకన్నా ముందు ఈ ఆరో వార్డు సచివాలయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ, అమ్యూనీటీ సెక్రటరీ పోస్టులలో రెగ్యులర్ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి

## ప్రిన్సిపల్ ఇందిర



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు బోధించుటకు అతిధి అధ్యాపక పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవ లసినదిగా ప్రిన్సిపల్ కే. ఇందిర ఓ ప్రకటనలో తెలియజేశారు. తెలుగులో పోస్ట్ గ్రాడ్యుయేట్ అర్హత కలిగి, అనుభవం ఆసక్తి ఉన్న అభ్య ర్థులు అవసరమైన సర్టిఫికెట్లతో తమ దరఖాస్తును ఈనెల 10.08.2025 వ తారీకు లోపు కళాశాల కార్యాలయంలో అందజేయాలని,, ఈనెల 11.8. 2025 వ, తారీకున ఉదయం 10 గంటలకు నిపుణుల కమిటీ ఎంపిక నిమిత్తం కళాశాలకు హాజరు కావలసినదిగా సూచించారు..

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక లైఫ్ హాస్పిటల్ నందు జ్యోతి అనే మహిళకు రక్తం తక్కువగా ఉండటంతో ఓ పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు సుమన్ బాబుతో రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్, కృపా అగ్ని షారోన్ ట్రస్టు సభ్యులు సుమన్ బాబు, సురేష్, నవిన్ పాల్గొన్నారు.

# ఘనంగా భాగవత సప్తహ పఠనం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండలం కసనూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం భాగవత సప్తహ పఠనం భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన విశేష పూజలు అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తుల భక్తిశ్రద్ధలతో మంత్రపుష్పం కలశ ప్రదర్శన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పులివెందుల భాగవత భక్త సమాజ నిర్వహణ గ్రామస్తులు దాతల సహకారంతో విజయవంతంగా ముగిసింది .పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ వివాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి నారాయణరెడ్డి పాపిరెడ్డి, రంగనాథ్ , గంగిరెడ్డి, సాంబశివారెడ్డి, రామలింగారెడ్డి, విజయ కుమార్ శర్మ, ప్రొద్దుటూరు,గురు దేవ్ రామిరెడ్డి, గోపాలకృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడు నంద్యాల లో జరుగు బిషప్ పట్టాభిషేక మహోత్సవాన్ని జయప్రదం చేయండి

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కలసపాడు కు చెందిన గురువు అదే నంద్యాల అధ్యక్ష మండలానికి నూతన బిషప్ గా రెవరెండ్.కామనూరి సంతోష్ ప్రసన్న రావు ఎన్నిక కావడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలసపాడు పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ డీనరీ చైర్మన్ రెవ.ఆనంద్ కుమార్, ప్రెస్బిటర్ రెవ.ఆశిష్ గాబ్రియేల్, స్థానిక సంఘ కమిటీ ఆధ్వర్యంలో సంఘస్తులు నంద్యాలకు బయలుదేరుతారు. దీనిని పురస్కరించుకుని పలువురు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన బిషప్ నంద్యాల అధ్యక్ష మండల విశ్వాస సమాజానికి గొప్ప నాయకుడిగా, మార్గదర్శకునిగా, కొనియాడారు. ప్రజలు కూడా కొత్త బిషప్ నాయకత్వంలో ప్రేమ శాంతి నమ్మకం మరియు సేవ అనే విలువలను అనుసరించాలన్నారు.ప్రజల విశ్వాసాలకు ఆశయాలకు అనుగుణంగా ఆధ్యాత్మిక సేవాపథాన్ని కొనసాగించాలని కోరారు. ప్రజల సహకారంతో సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నంద్యాల డయాసిస్ అభివృద్ధి ఆలోచనలకు ప్రజల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. పీఠాధిపతుల పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేబీ సరోజ,శ్రీనివాస్ పాల్, రవి క్రీస్తుధారి, దయా మూర్తి,సాల్మన్, మోజెస్,రవి,రత్న సుభా షిణి, సరళ,కీర్తి, మేరమ్మ,వసంత కుమారి, యేసుదాస్ , అబ్రహం, స్వామి పాదం,డేవిడ్, సైమన్,కమలాకర్,జాకబ్, ప్రసన్న, రత్న ప్రభాకర్, స్టీఫెన్,రవి సు ధాకర్, రత్న రాజు, సంగీతరావు, యెష యా, శకుంతలమ్మ, విజయ జ్యోతి, నిర్మల దయానిధి, గీతారూత్, చంద్రమ్మ, భాగ్యమ్మ, స్వరూప,సలోమి, జెసింతా, కిషోర్, కె.జె.ప్రవీణ్ (చిన్ను), సుధానంద్, జానీ, ప్రవీణ్ ,జాషువా, వినీల్,రిచర్డ్స్ ,ప్రభు కుమార్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురం మండలం కసనురు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో సోమవారం వేద మం త్రోచ్చారణల మధ్య ఘనంగా ధ్వజస్త ంభం ప్రతిష్ట కార్యక్ర మాలను కోడుమూరు జానకి రామ శర్మ రవీంద్రనాథ్ స్వాముల ఆధ్వ ర్యంలో ఘనం గా నిర్వహించారు. కాశీ విశ్వేశ్వర ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ 18 అడు గులు గల ఒకే రాతిలో మొలచిన ధ్వజ స్తంభం, ధ్వజస్తం 18 టన్నుల బరువు గల ధ్వజ స్తంభాన్ని రెండు జెసిపి సహా యాలతో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ధ్వజస్తంభ దాతలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మరియు దాతల సహాయ సహ కారాలతో నిర్వహించారు. వాటిలో భాగంగా గ్రామ దేవత పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట యంత్ర ప్రాణ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసా దాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజా సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం బిసి కాలనీలో సోమవారం శ్రీ సీతారామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు భక్తిశ్ర ద్ధలతో వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్ర మాలకు ఆలయ నిర్వహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి లకు ఆలయ నిర్వహణ ఘనస్వాగతం పలికి దుశాల్వాతో సత్కరించారు అనంతరం వేద పండితులచే సీతారాముల వారికి విశేష పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకోవడం జరిగింది. అనంతరం వైయస్ మనోహర్ రెడ్డి ఆలయ నిర్వాహకులతో మాట్లాడుతూ సీతారాముల విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగిస్తోందని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆలయ నిర్వహకులకు తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజే శారు. ఈ కార్యక్ర మంలో ఆంజనేయులు నాయుడు,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వెంకటాపురం గ్రామ ప్రజలు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం దర్శించి తరించండి

### పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి పిలుపు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్ర హ్మేంద్ర స్వామి మఠంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం నందు శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేం ద్రస్వామి మాస కళ్యాణ మహోత్స వాల్లో భక్తులు పాల్గొని తిలకిం చాలని పూర్వపు మఠా ధిపతి పెద్ద కుమారుడు శ్రీ వెంక టాద్రి స్వామి వారి పిలుపు నిచ్చారు. సంద ర్భంగా ఆయన విలేక రులతో మాట్లా డుతూ జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం లో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం ఈ నెల 6న ఉదయం 9 గంటలకు జరుగును ఈ కళ్యాణ మహోత్సవం మొట్టమొదటిసారిగా పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో భక్తజన ద్రవ్య సహకారంతో ఘనంగా జరుగుతాయని కావున శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తులు విరివిగా పాల్గొని దర్శించి పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలంటే ఎన్నో జన్మల పుణ్యం ఉంటే తప్ప దర్శించలేమన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మాస కళ్యాణ మహోత్సవాలు

### ఈనెల 6న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మాస కళ్యాణ మహోత్సవం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** శ్రీ మాతా గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మాస కళ్యాణ మహోత్సవం లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనట్లు మేనేజర్ ఈ శ్వరయ్య ఆచారి తెలిపారు. ఉదయం నూతన కళ్యాణ విగ్రహ మూర్తుల మహా సంప్రోక్షణ సందర్భంగా గోపూజ కార్యక్రమం దాతలు బెంగుళూరు వాస్తవ్యులు గౌరీ శంకరాచారి ధర్మపత్ని పద్మావతమ్మ మరియు రవికుమార్ ధర్మపత్ని నలినాక్షి పాల్గొన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రవచనాలను, నిర్వహించారు.కళ్యాణ మండపాన్ని విద్యుత్ దీపాల అలంకరణలతో తోర ణాలతో అలంకరించారు. ఈనెల 6 తేదీన శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరుగును. భక్త జనం పాల్గొంటారు. వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

# ఎండిపోతున్న పైర్లను కాపాడాలి

### ఏపీ రైతు సంఘం డిమాండ





**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముద్దనూరు మండల సమితి ఆధ్వర్యంలో పెనికలపాడు చెరువుకు నీరు విడుదల చేయాలని కోరుతూ సోమవారం గాలేరి నగిరి ప్రధాన కాలువ పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎం.వి సుబ్బారెడ్డి, మాజీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధం ఇల్లూరి కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ పెనికలపాడు, రాజుల గురువాయ పల్లె, ఏర్పుచర్ల,నొసం వారి పల్లి, తదితర గ్రామాల రైతులతో చర్చించి గాలేరు నగరి ప్రధాన కాలువ పరిశీలన చేశామన్నారు. ప్రధానంగా వామి కొండ రిజర్వాయర్ కింద పంట కాలవలు పూర్తయి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని, గత పది సంవత్సరాల నుండి పంట కాలవలు పిల్ల కాలవలు నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పుడు శ్రీశైలం నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజీ, పులిచింతల అన్ని ప్రాజెక్టులు నిండి ఈ సముద్రం పాలవుతున్న నీటిని రాయలసీమ ప్రాంతంలోని చెరువులకు నింపడం ద్వారా ప్రస్తుతం వర్షాభావం పరిస్థితుల్లో రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. ఈ పరిస్థితులలో తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు ఈ ప్రధాన కాలువ నుండి గ్రావిటీ ద్వారా పెనికిలపాడు వంకకు నీటిని మళ్ళించడం ద్వారా పెని కలపాడు, చిలంకూరు చెరువులు నింపవచ్చన్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ముద్దనూరు మండల ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, రైతులు రామ శివారెడ్డి, ఆర్ మహేశ్వర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి లో పాల్గొన్నారు.

# ఎర్రగుంట్లలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మన జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆదేశాల మేరకు ఎర్రగుంట్ల టౌన్ శాంతినగర్ 273, 274 బూతులల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్ర మాన్ని టిడిపి పట్టణ అధ్యక్షుడు సన్నపురెడ్డి సంజీవరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, దీపం పథకం, యువతకు ఉద్యోగాల, మహిళలకు ఉచిత బస్సు , రైతు సంక్షేమం ,అన్న క్యాంటీన్, రైతులు రైతు భరోసా డబ్బులు పడినందుకు రైతులు సంతోషం వ్యక్తం వ్యక్తం చేశారు అన్నారు. ఈ కార్యక్రమం బూత్ ఇంచార్జి ఒంటి కొమ్ము చంద్రశేఖర్ రెడ్డి రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఎస్పిజి చర్చిని సందర్శించిన సిఐ. డి శ్రీనివాసులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కలసపాడు లో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజి పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు పట్టణ దేవాలయమును పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు,తన సోదరుడు మరియు మిత్రబృందం తో సందర్శించారు. గురువులు ప్రార్థనలు చేశారు.దేవాలయ చరిత్ర అడిగి తెలుసుకొన్నారు.అనంతరం సిఐ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీనరీ చైర్మన్ రెవరెండ్.ఆనంద్ కుమార్, ప్రెస్బిటర్ రెవరెండ్.ఎస్.ఆశిష్ గాబ్రియేల్ బాబు,కారు.జె.ప్రవీణ్ కుమార్ (చిన్ను), శ్రీనివాస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి

- తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి - ఎంపీడీవో సి. రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఫిర్యాదులను పరిష్కరించి సకాలంలో పూర్తి చేయాలని మండల తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి, మండల అభివృద్ధి అధికారి సి. రామకృష్ణ లు పేర్కొన్నారు. సోమవారము తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ లు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు రైతులు, విద్యార్థులు, తదితరులు తమ సమస్యలను అర్జీల ద్వారా అందించారని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి , సౌజన్య, కళావతి, గృహనిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాముల గుడికి మైక్ సెట్ వితరణ

## మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడి పల్లె లోని రాముల గుడికి మైక్ సెట్ వితరణగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆలయ నిర్వాహకులు చేతికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో భక్తి పాటలు పెట్టేందుకు భజన కార్యక్రమాలు నిర్వహించేందుకు మైక్ సెట్ లేదని, ఆలయ నిర్వాహకులు వారి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే ఆయన స్పందించి ఆ ఆలయానికి మైక్ సెట్ వితరణగా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పురుషోత్తం , కోళ్ళ భాస్కర్ , కో ఆప్షన్ చంద్ర మౌళి , సూరి , కృష్ణ మూర్తి మరియు ఎర్రగుడి పల్లె యూత్ తదితరులు గ్రామస్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## అలింకో దివ్యాంగుల స్క్రీనింగ్ శిబిరం విజయవంతం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** భారత కృత్రిమఅవయవాల తయారీసంస్థ (అలింకో) సహకారంతో పులివెందుల మున్సిపాలిటీ రూరల్ మరియు వేములమండల పరిధిలోని దివ్యాంగులకు అవసరమైన సహాయపరికరాల స్క్రీనింగ్ శిబిరం పట్టణంలోని నాలుగురోడ్ల గాంధీసర్కిల్ సమీపంలోగల అహోబిలపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.మూడుచక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, బ్యాటరీ సైకిళ్లు, శ్రవణయంత్రాలు, చేతికర్రలు, వాకర్స్ తదితర ఉపకరణాల కొరకు జరిగిన స్క్రీనింగ్ శిబిరంలో అర్హులైన వికలాం గులను గుర్తించి, వారివైకల్యశాతం ఆధారంగా, వారికి అవసరమైన వివిధ సహాయ పరిక రాలను నమోదు చేయడం జరిగింది. అర్హత పొందిన దివ్యాంగులందరికీ త్వరలో నిర్వహించే పంపిణీ శిబిరంలో ఉపకరణాలను అందించడం జరుగుతుందని, పులివెందుల వైద్య శిబిరానికి 300 మందికి పైగా దివ్యాంగులు హాజరై వైద్య పరీక్షలు పూర్తి చేసుకున్నారని, వారందరికీ అతి త్వరలో సహాయ పరికరాలు అందించబడతాయని కడప జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ పునరావాసఅధికారి మారెళ్ళ శ్రీకాంత్ తెలిపారు .ఈ కార్యక్రమంలో అలింకో వైద్య నిపుణులు డాక్టర్ శివ ఆశిష్ పట్నాయక్, డాక్టర్ అన్నుశుక్లా, వికలాంగులశాఖ అధికారి శ్రీకాంత్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, పులివెందుల, వేముల భవిత స్కూలు రిసోర్సు ఉపాధ్యాయులు ప్రకాశమ్మ, స్వాతి, కరుణాకర్, మాధవి, వివిధ సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు సహాయ పరికరాల గుర్తింపు శిబిరానికి హాజరుకండి ఎంపీడీవో



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో నుంచి దివ్యాంగులు మరియు వయోవృద్ధులు మెడికల్ క్యాంపుకు హాజరుకావాలని ఎంపీడీవో ఆదేశించడం జరిగింది వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు ఆదేశించడం ఏమనగా దివ్యాంగుల . వయోవృద్ధులను నేడు తేదీ 05.08.2015 న ఉదయం 9 గంటలకు పోరుమామిళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు క్యాంపింగ్ నిర్వహించడం జరుగును. కావున అందరూ వెల్ఫేర్ అసిస్టెంట్లు తమ పరిధిలో ఉన్న దివ్యాంగులను మరియు వయోవృద్ధులను సదరు క్యాంపింగ్ కు హాజరగునట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం అయినది. సదరు ప్రక్రియ సజావుగా జరుగునట్లు పంచాయతీ కార్యదర్శులు మోనిటరింగ్ చేయవలసిందిగా ఎంపీడీవో మహబూబ్ బీ ఆదేశించడం అయినది.

# రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం కొట్టాల పల్లె గ్రామానికి చెందిన నల్లి జయరాములు, రవణమ్మ ల ఏకైక పుత్రుడు రామ్ ప్రదీప్ కుమార్ వివాహ రిసెప్షన్ వేడుకలకు విచ్చేసి నూతన వధూవరులను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తోపాటు మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంగల్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచ్ వీర భద్రుడు, కృష్ణారెడ్డి, మాబు, కుప్పాల రమణ లు పాల్గొని ఆశీర్వదించారు.

# వెల్ఫేర్ సమితి ఆధ్వర్యంలో ఆర్ఓ ప్లాంట్

- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం
- అధ్యక్షుడు ఎస్. నజీర్ అహ్మద్



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** కడప రూరల్ డెవలప్‌మెంట్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ని ఏర్పాటు చేసినట్లు ఆ సంక్షేమ సమితి అధ్యక్షుడు ఎస్.నజీర్ అహ్మద్ వెల్లడించారు. సోమవారం మండలంలోని చిలెకంపల్లి జడ్పీ హైస్కూల్ నందు ఈ వాటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని ఉపాధ్యాయులు, విధ్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మంచినీటి శుద్ధి ప్లాంట్ ని ఏర్పాటు చేశామని, దీంతో నీటి మూలమైన వ్యాధుల నుంచి రక్షణ పొందగలమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే తమ సంక్షేమ సమితి ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ రాయల్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి

## అంగన్ వాడి కేంద్రాల్లో వారోత్సవాలు

## ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత



**కమలాపురం మేజర్‌న్యూస్ :** పుట్టిన బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి అని వాటి ప్రాధాన్యతను తల్లులు తెలుసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత, వైద్య అధికారి హిమనూర్ అన్నారు, సోమవారం మండల పరిధిలోని పెద్ద చెప్పలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు, వైద్య సిబ్బందితో కలిసి తల్లులకు తల్లిపాల ఆవశ్యకతను వివరించినట్లు సూపర్వైజర్ ఎర్ర సాని సుబ్బమ్మ, మేరీ విజయకుమారి లు తెలిపారు. బిడ్డల తల్లులతో సమావేశం నిర్వహించి తల్లిపాల ఆవశ్యకతను తెలియజేశారు, పుట్టిన బిడ్డకు తల్లిపాలు టీకాల పనిచేస్తాయన్నారు, ఈనెల 1వ తేదీ నుంచి ఏడవ తేది వరకు అన్ని అంగన్ వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల నిర్వహించి బిడ్డల తల్లులకు అవగాహన కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శాంతమ్మ,సిహెచ్ఓ విజయలక్ష్మి, ఏఎన్ఎం అంగన్ వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు హెల్పర్లు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు..

## లింగాల మండలంలో అలింకో వైద్యశిబిరం



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని వివిధ గ్రామాలనుండి మండల కేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరంలో దాదాపు 100 మందికి పైగా వికలాంగులు, వయోవృద్ధులు హాజరై వివిధ వైద్యపరీక్షలు చేయించుకుని వివిధరకాల ఉపకరణాలకు అర్హత సాధించారు. అర్హులైన దివ్యాంగులందరికీ త్వరలో నిర్వహించే పంపిణీ శిబిరంలో వారికి అవసరమైన సహాయ పరికరాలు అధికారులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో అలింకో వైద్యనిపుణులు, కడపజిల్లా వికలాంగుల సంక్షేమశాఖ పునరావాస అధికారి శ్రీకాంత్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, లింగాల హైస్కూలు ప్రత్యేక విద్యాసహాయకులు వైవి. నారాయణమ్మ, లింగాల దివ్యాంగుల భవిత స్కూలు ప్రత్యేక రిసోర్స్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వరలక్ష్మి, ఫిజియోథెరపిస్టు సుధీర్, సచివాలయ కార్యదర్శులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై రివ్యూ మీటింగ్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై సీనియర్ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్ సోమవారం రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరిం చారు, ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు శ్రీమతి ఎమ్ శాంత, శ్రీమతి ఎన్.చంద్రకాంతమ్మ, ఎం.వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్లు పి.మనోహర్, శ్రీమతి ఎం సౌజన్య, ఎన్. నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఏఎస్.రవితేజ పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి గడచిన 50 సంవత్సరాల లో ఓటమి లేదు

## 40 సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధి వైయస్ కుటుంబం ద్వారానే

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలో వైయస్ కుటుంబం పొందినటువంటి మంచితనం ద్వారానే 50 సంవత్సరాల కాలంలో ఓటమి ఎరుగకుండా ముందుకెళ్తున్నారని, 40 సంవత్సరాల కాలంలో కేవలం రాజశేఖర్ రెడ్డి మరియు జగన్మోహన్ రెడ్డిలు అధికారం ద్వారానే పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమైందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల్లోని స్థానిక క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం పులివెందుల ప్రాంత రూరల్ మండలానికి సంబంధించి ఒక సంవత్సర కాలానికి జరుగుతున్నటువంటి జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి అత్యధిక ప్రాధాన్య పిలుస్తున్నారని గతంలో సాంప్రదాయాలను పరిశీలిస్తే మరణించిన కుటుంబం నుండే అభ్యర్థిని నిలిపే సాంప్రదాయానికి టిడిపి వారు తిలోదకాలు ఇస్తూ నామమాత్రమైన బలం ఉన్నచోట ధన బలం మరియు పోలీసు బలగాలతో విజయానికి ప్రయత్నిస్తున్నారని, కేవలం జగన్మోహన్ రెడ్డి నాయకత్వానికి మరియు పాలనను నమ్మి ముందుకు వెళ్తున్నామని, ప్రజాస్వామ్యానికి అనుకూలంగా ప్రజలే ఓట్లు వేయగలిగిన పరిస్థితి ఈ మండలంలో ఉంటే మూడు నుంచి నాలుగు వేల ఓట్లలో మెజారిటీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం



సాధిస్తుందని కానీ దానికి విరుద్ధంగా ధనాన్ని ఖర్చు చేసి, దౌర్జన్యం సృష్టించి, పోలీసులను ఉపయోగించి విజయాన్ని అందుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఏది ఏమైనప్పటికీ రాజకీయ పరిజ్ఞానం కలిగి వివేకంతో విశ్వాసంతో నమ్మిన తన ప్రజా నాయకుడి పై నమ్మకంతో డబ్బుకు అమ్ముడుపోకుండా ఓటు హక్కును వినియోగించుకుంటారని, పులివెందుల ప్రజలకు చంద్రబాబు నాయుడు నీచపు నాయకత్వానికి జరుగుతున్నటువంటి పోటీని ప్రజలు అవగతం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఐ.ఎస్.ఎఫ్ కమలాపురం ఏరియా నూతన కమిటీ ఎన్నిక

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

**కమలాపురం మేజర్‌న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కమలాపురం ఏరియా నూతన కమిటీ ఎన్నిక సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఏఐఎస్ ఎఫ్ కమలాపురం ఏరియా అధ్యక్షులుగా రాఘవేంద్ర, కార్యదర్శిగా షేక్ సాదిక్, ఉపాధ్యక్షుడిగా మణికంఠ రెడ్డి,తిలక్ సహాయ కార్యదర్శులుగా షేక్ రాబాని సుబ్బరాయుడు వెంకట సాయి కోశాధికారిగా శశి కాంత్ సోషల్ మీడియా సభ్యులుగా ఫయాజ్ అంజి తదితరులను ఏరియాకమిటీ సభ్యులుగా ఎన్నుకో వడం జరిగింది..ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పైన రాజీలేని పోరాటం చేయాలని వారు అన్నారు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను వారు అభినందించారు నూతనంగా ఎన్నికైన ఏఐఎస్ఎఫ్ కమలాపురం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర,సాధిక్ లు మాట్లాడుతూ నియోజ వర్గంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పైన రాజీలేని పోరాటం నిర్వహిస్తామని తెలిపారు...ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులపై ఫీజుల భారం అధికమవుతుందని నిబంధన విరుద్ధంగా విద్యాసంస్థలు నడుపుతున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ



అధికారులను కోరడం జరిగింది..ఎస్సీ ఎస్టీ బీసీ మైనా రిటీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగేశ్వరావు,రెడ్డయ్య రమణ మాజీ ఏఐఎ స్ఎఫ్ నాయుకులు న్యాయవాది బి ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలి

## జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్

**కడప టౌన్ మేజర్‌న్యూస్ :** నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము" డిస్ట్రిక్ట్ టాస్కోర్సు మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 01 నుండీ 02 సంవత్సరాలలోపు పిల్లలకు 200 మిగ్రా. మరియు 03 నుండీ 19 సంవత్సరాలలోపు పిల్లలకు "ఆల్బెండజోల్" 400 మిగ్రా. మాత్రలు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడి కేంద్రములలో మధ్యాహ్న భోజనం తరువాత మింగిస్తారు. పాఠ శాలలకు వెళ్ళని పిల్లలు అంగన్ వాడి కేంద్రములలో మింగించడం జరుగుతుంది .ఈ సందర్భంగా అన్ని పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత,(గోర్లు కత్తిరించుకోవడం, భోజనానికి ముందు, మల విసర్జన తరువాత చేతులు సబ్బుతో కడుక్కోవడం ) కాళ్ళకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగు దొడ్లను వాడటం , వంటి అంశాలపై "ఆరోగ్యవిద్య" ద్వారా అవగాహన కల్పిస్తారు .జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠ శాలలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు మరియు అంగన్ వాడి



కేంద్రా లలో 1 నుండి 19 సంవతరాలలోపు పిల్లలకు 12.08.2025 తేదీన మరియు 20.08.2025 తేదిన నులి పురుగుల నివారణ మందు మింగిస్తారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి కార్యకర్తలు, స్వయం సహాయక బృందాలు, కలసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యశాఖదికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐసిడిఎస్, జడ్పీ సిఈఓ , జాయి ంట్ డైరెక్టర్ , సోషల్వెల్ఫేర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, మెడికల్ సూపరిం టెండెంట్ , ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, కడప, తదితరులు పాల్గొ న్నారు. అలాగే "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము" ప్రాముఖ్యతకై గోడ పత్రాలు విడుదల చేశారు.

# డ్రైనేజీ పనులను ప్రారంభించిన శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** నగరంలోని మారుతీ నగర్ ఆరవ రోడ్డులో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పనులను టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సోమవారం కాలువ పనులకు పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో స్థానిక ప్రజలు మురుగు నీటి సమస్యను తన దృష్టికి తెచ్చారని, అధికారంలోకి రాగానే సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమని, సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే, సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, రంజిత్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నన్ను వైకాపా నాయకులు బెదిరిస్తున్నారు

## వైకాపా నాయకులనుండి ప్రాణహాని ఉంది - ఎంపీపీ విశ్వనాథ్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైకాపా నాయకులు వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి, ఎంపీపీఏ రాఘవరెడ్డి లతో నాకు ప్రాణహాని ఉందని ఎంపీపీ విశ్వనాథరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్ శ్రీనివాసరెడ్డి, రామకోటి ఆదినారాయణ తో కలిసి టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైకాపా నాయకులు నాకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని విశ్వనాథరెడ్డి అన్నారు. రోజు నువ్వు వైకాపా నుండి టిడిపిలోకి ఎందుకు వెళ్లావని వారి బెదిరిస్తు న్నారన్నారు. వారిగుండా నాకు ప్రాణహాని ఉందని నాకు రక్షణ కల్పించా లన్నారు. జడ్పిటిసి ఉప ఎన్నికలు అయిపోయే వరకు నువ్వు వెళ్లే దానికి వీలులేదని వారు నన్ను బెదిరిస్తున్నారన్నారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ ఎవరు ఎలాంటి బెదిరింపులు కు గురిచేసిన భయపడే ప్రసక్తి లేదన్నారు. ఎన్నికలు సజావుగా జరుగుతాయన్నారు.

# నేడు దివ్యాంగులకు, వయోవృద్ధులకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు

## అర్హత ఉన్నవారికి ఫ్రీగా సహాయ ఉపకరణాలు పంపిణీ



**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలంలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు మధ్యా హ్నం రెండు గంటల నుండి సాయ ంత్రం ఐదు గంటల లోపు నేడు అట్లూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యా ంగులు, వయోవృద్ధులకు ఉపయోగపడే సహాయ జీవన పరికరాల పంపిణీ కడప జిల్లా పరిపాలన యంత్రాంగం వారి సహకారంతో భారత ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అలిమ్ కో ద్వారా దివ్యాంగులు, వయోవృద్ధులకు ఎవరెవరికి ఏ పరికరం అవసరమో గుర్తించి సహాయ పరికరాలు ఇవ్వడం జరుగుతుందని అందుచేత మండలంలోని అర్హత కలిగిన దివ్యాంగులు వయోవృద్ధులు ఈ ప్రత్యేక శిబిరానికి హాజరై సద్వినియోగం చేసుకోవాల్సిందిగా అట్లూరు మండల ఎంపీడీవో టీ వెంగముని రెడ్డి తెలిపారు ఈ వైద్య శిబిరానికి వచ్చే దివ్యాంగులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సదరం సర్టిఫికెట్, రెండు ఫోటోలు ఆదాయ ధ్రువీకరణ పత్రం, మొబైల్ నెంబరు అన్నీ కూడా రెండు సెట్లు జిరాక్సు వెంట తీసుకురావాలని అలాగే వయోవృద్ధులు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఆదాయ ధ్రువీకరణ పత్రం రెండు ఫోటోలు మొబైల్ నెంబరు అన్ని కూడా రెండు సెట్లు జిరాక్స్ లు వెంట తీసుకురావాలని ఆయన తెలిపారు

# విద్య స్వేచ్ఛను భరించే విద్యాశాఖ జీవనం రద్దు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ఐఎస్ జిల్లా కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విద్యా స్వేచ్ఛను హరించే విద్యాశాఖ జీవో ను రద్దు చేయాలని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు కి వినతిపత్రం ఇవ్వడం జరిగినదని. అఖిలభారతం ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు విడుదల చేసినటువంటి నూతన జీవో ఉత్తర్వులు పాఠశాలలోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను. ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉన్నాయి. ఈ యొక్క జీవనం వెనుకకు తీసుకోవాలని వారన్నారు. పాఠశాల విద్యా కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులు మూలంగా విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారని అన్నారు. ఇది విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేందుకు వెళ్ళిన వారికి ఈ ఉత్తర్వులు ద్వారా అనుమతులు ఉండబోవని దీని ద్వారా విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా విద్యార్థులనోరు నొక్కే ప్రయత్నమేనని అర్థం అవుతుంది. ఇటువంటి వైఖరి సరైనది కాదు. విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపేవారు. వారి పాత్రను గుర్తిచేసారు. ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెప్తున్న విద్యాశాఖ పిటిఎం పేరుతో చేసేందేమిటి. ఎంఎల్ఏలు వారి అనుచరులు పాఠశాలల్లోకి వచ్చి సమస్యలు చెప్పినవారిని బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయి కదా అటువంటి సమయంలో విద్యాశాఖ ఎటువంటి చర్యలు చేపట్టింది. వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉత్తర్వులు ద్వారా ప్రయివేటు, కార్పొరేటు పాఠశాలల్లో విద్యావ్యాపారాన్ని, అక్కడ జరిగే అరాచకాలను వామపక్ష విద్యార్థి సంఘాలు అడ్డుకొని, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ జీవో ద్వారా ఇక నుండి ప్రైవేటు వ్యాపారం, అక్రమాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుంది. దీంతో వారి దోపిడీనీ ఇష్టాను రాజ్యాంగ పెంచుకోవడం జరుగుతుంది అని వారన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించే విధంగా ఉన్న ఈ జీవోను వెంటనే వెనుకకు తీసుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ఐఎస్ విద్యార్థి సంఘాలుగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు.

# పోలీస్ కళా జాగృతి బృందం అవగాహన సదస్సు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం కాలనీలో సోమవారం రాత్రి కడప జిల్లా ఎస్పీ ఇజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణం యాదవ్, అట్లూరు ఎస్సై బి.రామ కృష్ణ ఆధ్వర్యంలో కడప పోలీస్ కళా జాగృతి బృందంచే ఎర్రచందనం సైబర్ క్రైమ్ నేరాలు, ముఠా కక్షలపై వేషధారణ ధరించి గ్రామ ప్రజలకు నాటకం ప్రద ర్శించి పాటల రూపంలో అవగాహన కల్పించారు గ్రామ ప్రజలకు నాటక ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలను రెచ్చగొట్టే విధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రుల వ్యాఖ్యలు

### పోలవరం నుండి వృధాగా పోతున్న నీటి వనరులను వాడుకుంటే నానాయాగి చేస్తున్నారు

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** బనకచర్ల మరియు పోలవరం స్వరూపం పై అవగాహన ఉన్న కేవలం తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలను రెచ్చగొట్టే విధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు వ్యవహరిస్తున్నారని, పోలవరం నుండి సముద్రంలోకి వృధాగా పోతున్న నీటి విలువలను వినియోగం లోకి తెచ్చుకోవాలన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను తప్పుపడుతూ మంత్రులు నానా యాగి చేస్తున్నారని తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు పై తెలంగాణ మంత్రులు చేసినటువంటి వ్యాఖ్యలను ప్రతిఘటించారు. పోలవరం ప్రాజెక్టు తర్వాత గోదావరి సముద్రంలో కలిసే సందర్భంలో సుమారు 3000 టి ఎం సి నీరు సముద్ర గర్భంలో కలవడం జరుగుతోందని వాటిలో భాగంగానే కేవలం 200 టీఎంసీల నీరును బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నది ఏపీ ప్రభుత్వ లక్ష్యమని, తెలంగాణ ప్రాంతంలో నిర్మించినటువంటి కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా సుమారు 250 టీఎంసీల నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లకుండా కట్టడి చేయగలిగారని వీటి ద్వారా దిగువ ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్‌కు నష్టం జరిగే అవకాశం ఉన్నప్పటికీ ఆనాడు ఈ ప్రాంతాల మధ్య ఉన్నటువంటి స్నేహపూర్వక భావంతో ఆనాడు కాలేశ్వరం ప్రాజెక్టును అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించలేదని, బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ ప్రాంతానికి ఏమాత్రం అన్యాయం జరిగే పరిస్థితి లేదని కేవలం జగన్మోహన్ రెడ్డికి మేలు చేయాలి మరియు ప్రాంతీయ ద్వేషాలను రెచ్చగొట్టాలన్న దురాలోచనతో కాంగ్రెస్ పార్టీ మంత్రులు మాట్లాడుతున్నారని, రెండు తెలుగు రాష్ట్రాలు రెండు కళ్ళలాంటివని రెండు ప్రాంతాలకు అన్యాయం చేసే ఆలోచన తమకు లేదని కేవలం వృధాగా పోతున్న నీటిని వినియోగించుకునేందుకే ప్రాజెక్టును రూపొందిస్తున్నామని మాట్లాడిన లోకేష్ బాబు మాటలను తప్పుపడుతున్నారని, ఇటీవల కేంద్ర ప్రభుత్వ జల వనరుల శాఖ ఇరు రాష్ట్ర మంత్రుల మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి వివిధ సమస్యల పరిష్కారం కోసం మరియు సాగునీటి ప్రాజెక్టులపై సందర్భంగా బనకచర్ల మరియు పోలవరం ప్రాజెక్టుపై చర్చ జరగలేదని రేవంత్ రెడ్డి పేర్కొనగా ఉత్తంకుమార్ రెడ్డి మాత్రం మరో విధంగా మాట్లాడుతున్నారని ఇప్పటికైనా ఆ రాష్ట్ర మంత్రులు లోకేష్ బాబు పైన మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పైన అవాకులు చెవాకులు తేలకుండా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేప నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజయోగ సాధనతోనే మానసిక ప్రశాంతత సాధ్యం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాజయోగ సాధన తోనే మానసిక ప్రశాంతత సాధ్యమని తపో మూర్తి బికె లీలా దీది అన్నారు. సోమవారం స్థానిక విజయనగరం వీధిలోని ఓం శాంతి భవనంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ స్నేహ మిలనం కార్యక్రమాన్ని బెంగళూరు నుండి విచ్చేసిన ఆంధ్ర కర్ణాటక సబ్ జోన్ డైరెక్టర్ తపో మూర్తి బికె లీలా దీది బికె శాంత ,సుశీల, సౌజన్యలు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. తపో మూర్తి బికె లీలా దీది మాట్లాడుతూ భారతీయ ప్రాచీన గృహస్థ ధర్మానికి చెందిన రాజయోగం యొక్క విశిష్టతను తెలుపుతూ, 80 సంవత్సరాల క్రితం ఉన్న ఉమ్మడి కుటుంబాలు కుటుంబంలో అన్యోన్యతలు, ఆప్యాయనురాగాలు ప్రేమలు, విలువలు, ఇప్పటి కుటుంబ వ్యవస్థలో నానాటికి కనుమరుగైపోతున్నాయని తెలిపారు. పవిత్ర గృహస్థ ధర్మానికి చెందిన రాజయోగం మానవ హితానికి, మనో వికాసానికి, స్వీయ ఉన్నతికి, జీవన సమతుల్యతకు, ఓ అద్వితీయమైన దివ్య ఔషధం అని తెలిపారు. కుటుంబ విలువలు సత్సంబంధాలు, సుఖసంతోషాలు, బాంధవ్యాలతో మిళితమైనా ఈ రాజయోగ జీవనం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. రాజయోగంలోని మన్మనాభవ ప్రక్రియ ద్వారా నస్వరమయ్యే శరీరంపై మమత్వం తొలగుతుందని, కామ, క్రోధ, లోభ, మోహ, అహంకారాలు, తొలుగుతాయని తద్వారా సర్వ మానసిక, శారీరక, రుగ్మతలు, తొలుగుతాయని ఆత్మచింతనా, మనోనిచ్చలతతో పరమేశ్వరున్ని ధ్యానించటం వల్ల మానసిక ప్రశాంతతను పొందవచ్చు అన్నారు. ప్రతినిత్యం జ్ఞాన,యోగ, ధారణ, సేవలతో జీవితంలో ఎదురయ్యే పలుసవాళ్లను, ఊహించని పరిణామాలను, తట్టుకునే మనోబలం, ఆత్మస్థైర్యం, స్వీయ క్రమశిక్షణను, పెంచుకోవచ్చున్నారు. అనంతరం శ్రావనమాసం సందర్భంగా ఆరావళీ పర్వతాల నుండి తెచ్చిన యజ్ఞోపవీతమైన పవిత్ర కంకణాలను, రక్షలను లీలా దీది గారు ప్రతి ఒక్కరికి కట్టారు. అందరికీ పవిత్ర దృష్టిని ఇస్తూ లీలా దీదీ గారు రాజయోగ సాధన చేయించారు. కుమారి సుష్మ తన కూచిపూడి నృత్యంతో అందరినీ అలరించింది.

# కడప నగర పాలక సంస్థలో అవినీతిపై సమగ్ర విచారణకు సీపీఎం ఆందోళన




**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** కడప కార్పొరేషన్ లో జరుగుతున్న చెత్త పన్ను వసూలు, కుక్కల ఆపరేషన్, ఫుట్ పాత్ వసూళ్లు, అడిషనల్ కార్మికుల సంఖ్య, వేతనాలపై నిజాయితీ గల అధికారి చేత సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు కడప నగర పాలక సంస్థ ఆఫీస్ ఎదుట సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో చెత్త పన్ను వసూళ్ల, ఇతర విభాగాల్లో అవినీతిపై ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటి నుండి వసూలు చేసే చెత్త పన్నులు రద్దు చేసిందని, కానీ అపార్ట్మెంట్లు, హోటళ్లు, హాస్పిటల్, షాపింగ్ మాల్స్, వస్త్ర పరిశ్రమలు లాంటి వాణిజ్య, వ్యాపార సంస్థల నుండి వసూలు చేస్తున్న చెత్త పన్ను వసూళ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందన్నారు. ఈ అవినీతిలో దాదాపు 30 మంది సానిటరీ సెక్రెటరీ, ఇన్స్పెక్టర్ ల పాత్ర కీలకంగా ఉందని తెలిపారు. వీరితో పాటు అవినీతిని ప్రోత్సహించిన వ్యక్తులపై కూడా చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ ను ఉద్యోగం నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చెత్త పన్ను వసూళ్లలో కీలకంగా వ్యవహరిస్తున్న అధికారులతో పాటు కుక్కల ఆపరేషన్, ఫుట్పాత్ వసూళ్లు, అడిషనల్ కార్మికుల జీతాల విషయంలో అవినీతి జరుగుతోందన్నారు. అడిషనల్ కార్మికుల విషయంలో నెలకు 24 లక్షల రూపాయలు నిధులు దుర్వినియోగం అవుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. మలేరియా విభాగంలో ఫాగింగ్ విషయంలో కిరసనాయిల్ మాత్రమే వాడుతున్నారని, ఇది కూడా సక్రమంగా నిర్వహించకుండా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ఇదే కాకుండా ప్రజలకు సంబంధించిన పన్నుల విషయంలోనూ, బిల్డింగ్ పర్మిషన్ విషయంలోనూ, నీటి కనెక్షన్ల మంజూరు విషయంలోనూ పెద్ద ఎత్తున అవినీతి కొనసాగుతుందని ఆయన తెలిపారు. దీన్ని అరికట్టేందుకు జిల్లా అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, కామనూరు శ్రీనివాసులరెడ్డి, నగర కమిటీ సభ్యుడు చంద్రారెడ్డి, కుమారస్వామి రెడ్డి, రామకృష్ణారెడ్డి, జమీల, కామేశ్వరమ్మ, శివకుమార్, గోపాల కృష్ణయ్య, విజయ్, జార్జి, దాసరి నరసింహ, శేఖర్, గోవిందు, ప్రవీణ్ కుమార్ , రెబ్బ నరసింహ, సరిత, శంషాద్, వెంకట సుబ్బయ్య, సాంబశివరెడ్డి, పాల్గొన్నారు.